# అభివృద్ధి పథంలో శూన్యపహాడ్

**• రూ.7కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణం • రూ.1.10కోట్లతో అభివృద్ధి పనులు**



మూసీ నదిపై చెక్‌డ్యాం

పాలకవీడు, అక్టోబర్ 28 : మండలంలో అతి పెద్ద గ్రామ పంచాయతీల్లో శూన్యపహాడ్ ఒకటి. ఈ గ్రామం మండలంలో అతి చివరి గ్రామం. ప్రభుత్వం, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో పాటు, పల్లె ప్రగతి నిధులతో గ్రామం తన రూపురేఖలు మార్చుకుంది. 3వేలకు పైగా జనాభా, 10వార్డులు గల శూన్యపహాడ్ గ్రామంలో ఇప్పటికి వరకు మంజూరైన రూ.1.10కోట్లతో గ్రామం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతున్నది. వీటిలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.60లక్షలు, డీఎంఎఫ్‌టీ ఫండ్ రూ.20లక్షలు, ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.30లక్షలు ఉన్నాయి. రైతు ప్రమాద బీమా 5కుటుంబాలకు రూ.25లక్షలు, కల్యాణలక్ష్మి చెక్కుల రూపంలో 16మందికి లక్షల రూపాయలు అందించింది. గ్రామంలో 240మందికి వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందిస్తున్నారు. 20మందికి పైగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు.

### రూ.7కోట్లతో చెక్‌డ్యామ్ నిర్మాణం

ఉప ఎన్నికలో గెలిచిన వెంటనే ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి విశ్రాంత ఇంజనీర్ల బృందాన్ని తీసుకొచ్చి నియోజకవర్గవ్యాప్తంగా సర్వే చేయించారు. వారు ఇచ్చిన సూచనల మేరకు ప్రభుత్వంతో మాట్లాడి గ్రామం పక్కగా ప్రవహిస్తున్న మూసీ నదిపై చెక్‌డ్యామ్ నిర్మించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.7కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణం పూర్తవడంతో గ్రామంతో పాటు చుట్టుపక్క గ్రామాల్లో సైతం భూగర్భజలాలు పెరిగాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### రూ.30లక్షలతో లిఫ్ట్ మరమ్మతు పనులు

గత ప్రభుత్వాల హయంలో గ్రామంలో లిఫ్ట్ నిర్మించినా రైతులకు ఉపయోగపడ లేదు. సమస్యను స్థానిక నాయకులు ఎమ్మెల్యే శానంపూడి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వంతో రూ.30లక్షలు మంజూరు చేయించి లిఫ్టు మరమ్మతు పనులు ప్రారంభించారు. వచ్చే యాసంగి నాటికి లిఫ్టును రైతులకు అందుబాటులో ఉంచేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

### గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు

- పల్లె ప్రగతిలో భాగంగా గ్రామంలో రూ.2లక్షలతో ప్రతి వార్డు, వీధిలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు.
- డీఎంఎఫ్‌టీ, ఎస్‌డీఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామాభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేశారు.
- రూ.2.30లక్షలతో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం
- రూ.12.60లక్షలతో గ్రామంలో వైకుంఠ ధామం ఏర్పాటు
- రూ.10లక్షలతో ట్రాక్టర్, ట్రాలీ, వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసి గ్రామంలో ప్రతి రోజూ చెత్త సేకరణతో పాటు హరితహారంలో నాటిన మొక్కలకు నిరంతరంగా నీరు పోస్తున్నారు.
- ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంతో జరుగుతున్నాయి.

### రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి



ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, గ్రామస్తుల సహకారంతో రాజకీయాలకు అతీతంగా గ్రామ పురోభివృద్ధిలో ముందుకు సాగుతున్నాం. గ్రామాభివృద్ధికి కమిటీని ఏర్పాటు చేసుకున్నాం. గ్రామంలో పారిశుధ్యం, పచ్చదనానికి, ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం. పల్లె ప్రగతి, హరిత హారంతో గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నాం. గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటాం.

– రమావత్ బిక్కి, సర్పంచ్



కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

## శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, అక్టోబర్ 28 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు ముస్లింలు మద్దతుగా నిలువాలి

**• ఎమ్మెల్యే సైదిరెడ్డి**



హుజూర్‌నగరల్‌లో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్, అక్టోబర్ 28 : హుజూర్‌నగర్ నియోజకవర్గ ముస్లింలు తనకు మద్దతు తెలపాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. పట్టణంలోని షాదీఖానలో శనివారం ఏర్పాటు చేసిన మౌజన్, ఇమామ్‌ల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇమ్రాన్, మైనార్టీ నాయకులు ఎండీ షఫీ, నియోజకవర్గంలోని ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

### అప్పయ్య మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

హుజూర్‌నగర్ : మేళ్లచెర్వు మండలంలోని వెల్లటూరు కాలనీ చెందిన అల్వాల అప్పయ్య ఈత చెట్టు నుంచి పడి తలకు బలమైన గాయాలతో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతిచెందాడు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆస్పత్రిలో అప్పయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఇరుగు పిచ్చయ్య, శివారెడ్డి ఉన్నారు.



మఠంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

**• బీఆర్‌ఎస్ నాయకుడు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య**

మఠంపల్లి, అక్టోబర్ 28 : హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 31న నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలు, తండాల నుంచి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, కోలాహలం కృష్ణంరాజు, చలవాది సీతారామయ్య, దాసరి వెంకటరమణ, రవీందర్‌నాయక్, భరత్‌నాయక్, నవీన్‌నాయక్, ఆసిఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. సీఎం సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని వెంకట్రామాపురం, సర్వారం, గానుగుబండ, పరెడ్డిగూడెం, గారకుంటతండా గ్రామాల్లో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పసి పిల్లాడి దగ్గర నుంచి పండు ముదుసలి వరకు అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇంత మంచి పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు మాశెట్టి శ్రీహరి, కుక్కడపు గుర్వయ్య, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కీత రామారావు, పిడమర్తి అంజి, కడప ఇసాక్, బొంత సైదిరెడ్డి, వీరంరెడ్డి శంభిరెడ్డి, బాణోతు వెంకటేశ్వర్లు, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, బాణోతు సైదానాయక్, గాలి రామకృష్ణ పాల్గొన్నారు.

## చెరువులో నీరు అడుగంటకుండా చర్యలు తీసుకోవాలి

**• రైతులు మోటార్లతో నీరు తోడేస్తున్నారని మత్స్య సొసైటీ సభ్యుల ఆందోళన**

నేరేడుచర్ల, అక్టోబర్ 28 : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామ ఊర చెరువు నీరు అడుగంటకుండా చర్యలు తీసుకోవాలని పెంచికల్‌దిన్న మత్స్యశాఖ సొసైటీ సభ్యులు అధికారులను కోరారు. సొసైటీ సభ్యులు శనివారం చెరువును పరిశీలించి మాట్లాడారు. చెరువు పక్క రైతులు తమ పంటలు కాపాడుకునేందుకు మోటర్ల ద్వారా నీటిని తోడేస్తున్నారని, దీంతో అందులోని చేప పిల్లలు మృతి చెంది సొసైటీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఇరిగేషన్ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవట్లేదని, ఉన్నతాధికారులు చొరవ తీసుకుని చెరువులో నీటిని తోడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఇంజమూరి వెంకటయ్య, నాగయ్య, లచ్చయ్య, రాములు, వెంకటయ్య, సోమయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, భిక్షం, హరీశ్, శ్రీను పాల్గొన్నారు.



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్న ఊర చెరువును పరిశీలిస్తున్న సొసైటీ సభ్యులు


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**
★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

**KIDNY STONES**
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**CHANGE OF NAME**
★I, RUGH MATH, Resident of 1-4-724, Ambedkar Chowrasta, Bodhan, Nizamabad District-503 185, TS. Changed My Name to RAGHUNATH DIDEL, S/o. Ramdeen Ram Didel.
NT-320762

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059